జననేత కేసీఆర్..

ఘనంగా పుట్టినరోజు వేడుకలు.. పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు, అన్నదానాలు

మణికొండ, ఫిబ్రవరి 17 : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఆయా ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు.

● మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పంచవటికాలనీ రోడ్డు శివాలయంలో, రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ , నాయకులు ధన్‌రాజ్, నరేందర్, రూపారెడ్డి, లక్ష్మణ్‌రావు, ఉపేంద్రనాథ్‌రెడ్డి, విఠల్, శ్రీకాంత్, బాబు, రాఘవేందర్, షేక్ ఆరీఫ్, సందీప్, దిలీప్, కిరణ్, రేఖ, సంధ్య పాల్గొన్నారు.

● కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా నార్సింగి–మంచిరేవుల ప్రధాన చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నేత విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

● శంషాబాద్ రూరల్ : శంషాబాద్ పట్టణంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు మంచర్ల మోహన్‌రావు ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీశ్, రాష్ట్ర నాయకుడు మంచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గౌస్‌పాషా, మాజీ సర్పంచ్ సత్యనారాయణగౌడ్, దీప మల్లేశ్, రాజేందర్, హన్మంతు, చక్రధర్‌రెడ్డి, గుంటిచరణ్, రమేశ్‌గౌడ్, రాజునాయక్, కుమ్మరి రాజు, మహేశ్‌యాదవ్, కొమ్మగోపాల్, లింగం శ్రీశైలం, గిరిగౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. అలాగే.. మదన్‌పల్లి పాతతండాలో బీఆర్ఎస్ నాయకుడు నాగేశ్‌నాయక్ ఆధ్వర్యంలో పాఠశాలలో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. అలాగే.. గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రాజునాయక్, రమేశ్‌గౌడ్, అశోక్, పాండు, మల్లేశ్, శ్రీకాంత్, గిరి, కుమార్, యాదయ్య, పలువురు పాల్గొన్నారు.

● మైలార్‌దేవ్‌పల్లి: అత్తాపూర్ చౌరస్తాలో కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి స్థానికంగా ఉన్న చిన్నారులకు పంచిచెట్టారు. కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు అప్పారెడ్డి ముఖేశ్, లక్ష్మణ్, బంగి శ్రీను, మల్లేశ్, సంతోశ్ పాల్గొన్నారు. అలాగే.. లక్ష్మీగూడ ప్రాథమిక పాఠశాలలో కేక్‌కట్ చేయడంతో పాటు విద్యార్థులకు పండ్లు, వాటర్ బాటిల్స్ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్, రాఘవేందర్‌యాదవ్, రాజేశ్‌యాదవ్, అరుణ్‌ముదిరాజ్, ఈశ్వర్, సురేశ్, భాస్కర్, కార్తీక్‌ముదిరాజ్, మల్లేశ్, అశోక్‌కుమార్, రాజు, రాయుడు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

● ఎర్రగడ్డ : బోరబండ ఎస్సార్టీ నగర్‌లో కేసీఆర్ కటౌట్ వద్ద కేక్‌ను కట్ చేశారు. బొట్టుశివ, ఏడీ మధు, శివ, రాము, రాజేశ్, నారాయణ రెడ్డి, రమేశ్, వెంకట్రావు, తులసీరాం, శేఖర్ పాల్గొన్నారు. అలాగే.. బోరబండ బస్ టెర్మినల్ చౌరస్తా వద్ద జరిగిన కేసీఆర్ జన్మదిన సంబురాల్లో డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు రమేశ్ యాదవ్, విద్యార్థి విభాగం నాయకుడు కిరణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

● ఖైరతాబాద్ : ఖైరతాబాద్ లైబ్రరీ చౌరస్తాలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు గజ్జెల ఆనంద్, నాయకులు శ్రీనివాస్, దీప్ రాజ్, అశోక్ యాదవ్, అంజి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

● వెంగళరావునగర్ : షేక్ పేట్ డివిజన్‌లో జరిగిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ప్రదీప్ కుమార్, లక్ష్మణ్, రాజ్‌కుమార్, ఎల్లేశ్, వెంకటేశ్, లాలయ్య, రాము, నాగరాజు , తదితరులు పాల్గొన్నారు.

● జూబ్లీహిల్స్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను జూబ్లీహిల్స్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కార్పొరేటర్లు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్‌లో కార్పొరేటర్‌లు రాజ్ కుమార్, దేదీప్య రావులు మొక్కలు నాటారు. బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఛాతీ వ్యాధుల దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

నిమ్స్‌కు వీల్‌చైర్లు అందజేత

ఖైరతాబాద్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ఆయన సోదరుడు, సీనియర్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డితో కలిసి నిమ్స్ దవాఖానకు 15 వీల్ చైర్లను డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మి భాస్కర్ కు అంజదేశారు. ఈ సందర్భంగా నిమ్స్ పరిసరాలను పరిశీలించారు. మొదటి గేటు వద్ద రోగుల సహాయార్థం రూ.50లక్షలు తన సొంత నిధులతో వేయిటింగ్ హాల్ నిర్మించనున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం మణికొండ మున్సిపాలిటీలో కేక్ కట్‌చేసి.. సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నేతలు

కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసిన శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, బీఆర్ఎస్ నాయకులు

అత్తాపూర్‌లో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నేత అప్పారెడ్డి ముఖేశ్, తదితరులు

శంషాబాద్ పట్టణంలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూడలి వద్ద కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు, రాముడు యాదవ్,దుర్గేశ్, తదితరులు



ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్లు రాజ్ కుమార్, దేదీప్య విజయ్, తదితరులు

షేక్‌పేట్‌లో పేదలకు పండ్లు పంపిణీ చేస్తున్న ప్రదీప్ కుమార్, తదితరులు

లక్ష్మీగూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ కౌన్సిలర్ వెంకటేశ్, తదితరులు

పాలమాకుల గ్రామంలో సంబురాలు చేసుకుంటున్న నాయకులు

ఖైరతాబాద్ లైబ్రరీ చౌరస్తాలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

కేసీఆర్ జన్మదినం సందర్భంగా దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ధర్మారెడ్డి , ప్రీతం రాజ్, నవీన్ కుమార్, చిరంజీవి, నరేశ్ ముదిరాజ్, నరేందర్‌రెడ్డి, మంజుల, సుల్తానా, అశ్వక్,రాజు గౌడ్, మారి, వెంకటేశ్, శ్రావణ్, గోపాల్ , మహమ్మద్ ఇద్రిస్, గఫర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ యూనివర్సిటీ : కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజక వర్గంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిన సులేమాన్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎండీ జహీరోద్దీన్, శాస్త్రీపురం డివిజన్ అధ్యక్షుడు ముఖ్రం ఖాన్ , తదితరులు

మదన్‌పల్లి పాతతండాలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు నాగేశ్‌నాయక్, తదితరులు

రూ.150కోట్లతో సుందరీకరణ పనులు

సిటీబ్యూరో: హైదరాబాద్ ఇమేజ్‌ను మరింత పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. రూ. 150 కోట్ల అంచనా వ్యయంతో 106 ప్రదేశాల్లో సుందరీకరణ పనులు చేపట్టగా, ఇప్పటి వరకు 78 చోట్ల పనులు పూర్తి చేశామని, మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. షేక్‌పేట నాలా వద్ద రూ. 24 లక్షల వ్యయం, జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 45 వద్ద రూ.25 లక్షలతో చేపట్టిన సుందరీకరణ పనులను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంత్,డీసీ ప్రశాంతి, ఎస్ఈ రత్నాకర్‌పాల్గొన్నారు.

విద్యుత్ సౌధ హాకీ జట్టు కెప్టెన్‌గా కళ్లెం

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 17: టీజీ ట్రాన్స్ కో అండ్ డిస్కంలు ఇం టర్ సర్కిల్ హాకీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నేటి నుంచి 3 రోజుల పాటు నల్గొండలో జరుగుతాయి. విద్యుత్ సౌధ రిక్రియేషన్ క్లబ్ హాకీ జట్టు కెప్టెన్ గా ఎర్రగడ్డకు చెందిన కళ్లెం శ్రీనివాస్ రెడ్డి వ్యవహరిస్తారు. ఈయన విద్యుత్ సౌధలో అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. జట్టు మేనేజర్‌గా ఆనంద్ కుమార్‌ను నియమించారు.

ప్రజావాణికి నాలుగు ఫిర్యాదులు

బండ్లగూడ, ఫిబ్రవరి 17 : రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఉప కమిషనర్ రవికుమార్ అధ్యక్షతన సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్, ఇంజినీరింగ్, విద్యుత్‌కు సంబంధించిన విభాగాలపై నాలుగు ఫిర్యాదులు అందగా.. వాటిని సంబంధిత అధికారులకు అందజేసి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు

బండ్లగూడ, ఫిబ్రవరి 17 : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలోని కిస్మత్‌పూర్ గ్రామంలోని శివరామకృష్ణ దేవాలయ ఆవరణలో మూడు రోజులుగా కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు సోమవారంతో ముగిశాయి. చివరి రోజు వేద మంత్రాలు, యజ్ఞ హోమాల మధ్య విగ్రహాలను ప్రతిష్ఠించారు. శివుడు, రాముడు, అభయాంజనేయ, శ్రీకృష్ణుడు, నవగ్రహాలు, ధ్వజస్తంభాలు, నవగ్రహాలను ప్రతిష్ఠించారు.

ప్రైవేటు దవాఖానల తనిఖీ

జూబ్లీహిల్స్ :ప్రైవేట్ దవాఖానలు నిబంధనలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్లు కలిగి ఉండాలని శ్రీరామ్ నగర్ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ విజయ నిర్మల పేర్కొన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలు ప్రైవేట్ దవాఖానాలలో తనిఖీలు నిర్వహించారు. కాగా మంగళవారం హరిహర కళాభవన్‌లో జిల్లా వైద్య శాఖాధికారి ఆధ్వర్యంలో ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్‌హోమ్స్, అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్స్, క్లినిక్స్, డయాగ్నస్టిక్ సెంటర్స్, ఆయుష్ క్లినిక్స్, డిస్పెన్సరీస్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించనున్నారు.

కేసీఆర్ ఫొటో చూస్తేనే కాంగ్రెస్ నేతల్లో వణుకు..

కాంగ్రెస్ అధిష్టానం హుకుం.. ఫ్లెక్సీలు తొలగించిన మున్సిపల్ అధికారులు

మణికొండ, ఫిబ్రవరి 17 : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫొటో కనపడ్డాదంటూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం హుకూం జారీచేసింది. తెలంగాణ రాష్ట్ర సాధనకుడైన, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టిన రోజు సందర్భంగా సోమవారం నియోజకవర్గ పరిధిలోని నార్సింగి, బండ్లగూడ, శంషాబాద్ పట్టణ కేంద్రాల్లో బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతూ కేసీఆర్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ప్రధాన కేంద్రాలన్నీ గులాబీమయంగా మారాయి. దీంతో ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఫోన్లు వచ్చాయంటూ నార్సింగి , బండ్లగూడ మున్సిపల్ కమిషనర్లు కృష్ణమోహన్‌రెడ్డి, శరత్‌చంద్రలు ఫ్లెక్సీలను హడావిడిగా తొలగిస్తుండడంతో బీఆర్ఎస్ నేతలు అడ్డుకునేందుకు యత్నించారు. కానీ మేమేం చేయలేమంటూ పై నుంచి ఆదేశాలున్నాయంటూ గులాబీ పార్టీ అధినేత ఫ్లెక్సీలను తొలగించారు. ఇదేమి అన్యాయం అంటూ బీఆర్ఎస్ నేతలు వాగ్వాదానికి దిగినా ఫలితం లేకుండా పోయింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలను మాత్రం నెలల తరబడి ఉంచడంపై నేతలు విస్మయం వ్యక్తంచేశారు. ఇంత దిగజారుడు రాజకీయాలను చేయడం ఎక్కడ లేదంటూ నేతలు మండిపడ్డారు. కేసీఆర్ ఫొటో చూస్తే కాంగ్రెస్ నేతలు జీర్ణించుకు లేకపోతున్నారంటూ నార్సింగి మున్సిపల్ బీఆర్ఎస్ నేత విష్ణువర్ధన్‌రెడ్డి ఆరోపించారు.

నార్సింగి ప్రధాన చౌరస్తా వద్ద కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగిస్తున్న నార్సింగి మున్సిపల్ సిబ్బంది

ప్రజల గుండెల్లోనే కేసీఆర్..

'రాజేంద్రనగర్' బీఆర్ఎస్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి

మణికొండ, ఫిబ్రవరి 17: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలనే లెక్కచేయకుండా చావునోట్లో తలపెట్టిన ఉద్యమ నేత కేసీఆర్‌ను ప్రజల గుండెల నుంచి తొలగించే దమ్ము ఎవ్వరికీ లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పి.కార్తీక్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం కేసీఆర్ ఫ్లెక్సీల తొలగింపుపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా ప్రియతమ నేత పుట్టిన రోజును పురస్కరించుకుని మా నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కావాలనే కొంతమంది నేతలు తెరవెనుక ఉండి ఆడుతున్న కుట్రలో అధికారులు పావులుగా మారడం హాస్యస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ఫొటోలు చూస్తేనే కాంగ్రెస్ నేతల గుండెల్లో వణుకుపుడుతుందన్నారు. ఫ్లెక్సీలను తొలగించవచ్చేమో కానీ.. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్న గులాబీ నేతను ఎవ్వరూ చెరిపివేయలేరన్నారు. ఇంత చీప్ పాలిటిక్స్‌ను ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. అధికారులు ఇకపై అన్ని పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను ఇదేవిధంగా తొలగించాలని, లేదంటే తామే రంగంలోకి దిగి తొలగించే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. విధి నిర్వహణలో రాజకీయాలకు పావులుగా మారవద్దని కార్తీక్‌రెడ్డి అధికారులకు సూచించారు. లేదంటే ప్రతి విషయాన్ని భవిష్యత్తులో గుర్తించుకోవాల్సి ఉంటుందని అన్నారు.

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన.. హోటల్ సీజ్

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 17 : 'నమ స్తే తెలంగాణ'లో వచ్చిన కథనానికి స్పందించి యమ్మిసర్కిల్ హోటల్‌ను సీజ్ చేసినట్లు పంచాయతీ అధికారులు తెలిపారు. సోమవారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో కా లంచెల్లిన సోడా విక్రయం... ప్రశ్నించిన వినియోగదారుడిపై దాడికి యత్నం అనే కథనానికి స్పందించిన శంషాబాద్ ఎంపీడీవో మున్ని పెద్దషాపూర్ తండా పంచాయతీ కా ర్యదర్శి యాదయ్యకు ఆదేశాలు జారీ చేయడంతో వెంటనే ఆయన.. సిబ్బందితో పరిశీలించగా హోటల్ ఏర్పాటుకు ఎలాంటి అనుమతిలేదని తేలడంతోపాటు కాలం చెల్లిన సోడా సీసాలు కనిపించినట్లు తెలిపారు. ఇలా కాలం చెల్లిన వాటిని ఎలా విక్రయిస్తారని ప్రశ్నిస్తే అతడి నుంచి ఎలాంటి సమాధానం రాలేదని వివరించారు. దీంతో హోటల్‌ను సీజ్ చేశామని తెలిపారు.

పేద విద్యార్థులకు ఉచిత విద్యాబోధన

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 17: మహిళా విద్య సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని సేవా భారతి పర్యవేక్షకురాలు స్వప్న అన్నా రు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో సేవా భారతి ఆధ్వర్యంలో కిశోరి శికాస్ యోజన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..ఇందులో పేద విద్యార్థులకు ఉ చిత విద్యాబోధనను ప్రతి రోజు సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు అందిస్తున్నామన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళా విద్య ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. మహిళలు విద్యావంతులైతే ఒక కుటుంబమే కాదు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. చదువు, సంస్కారం, స్వావలంబన, వృత్తివిద్య, ఆరోగ్యం, తదితర వాటిపై పని చేస్తుందన్నారు. కిశోరి వికాస్ యోజన ద్వారా సమాజంలో సుస్థిర మార్పును తీసుకురావడమే లక్ష్యమన్నారు.

మహాశివరాత్రి మహోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 17: మహాశివరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు హైదర్‌గూడ ప్రణవ భక్త సమాజం అధ్యక్షుడు మోంద్ర నర్సింహా తెలిపారు. అత్తాపూర్ డివిజన్ రాంబాగ్‌లోని చిన్న అనంతగిరి దేవాలయంలో ఈ నెల 26న జరిగే మహా శివరాత్రి మహోత్సవాల సందర్భంగా జరిగే వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం దేవాలయం ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, ఉపాధ్యక్షులు బర్ల మల్లారెడ్డి, కోశాధికారి ఎస్.బి.హరినాథ్, నారగూడెం మల్లారెడ్డి, విజయ్‌కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

బార్‌లో వాగ్వాదం.. ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 17: బార్‌లో వాగ్వాదం దాడికి దారి తీసింది. ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను పలువురు చితకబాదారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... బోరబండ సైట్ 3, అన్నానగర్‌లో నివాసం ఉండే జి. ప్రసాద్ ట్రాఫిక్ కానిస్టేబుల్. ఆదివారం రాత్రి బంజారాహిల్స్ ఇందిరానగర్‌లో ఉన్న అమృత బార్‌కు వెళ్లాడు. అక్కడ ఇద్దరు వ్యక్తులు అకారణంగా ప్రసాద్‌తో వాగ్వాదానికి దిగారు. అనంతరం ప్రసాద్ బయటకు వెళ్లగా, మరో ఐదుగురిని రప్పించి అతడిని చితకబాదారు. అతని మెడలో ఉన్న మూడు తులాల బంగారం, రూ.12వేల విలువైన వాచ్‌ను లాక్కున్నారు. అక్కడికి పోలీస్‌వాహనం రావడంతో పరారయ్యారు. దాడికి పాల్పడిన వారిలో తనాల సాయికిరణ్, ఎడిగె ప్రణీత్ గౌడ్, నందిపాటి నవీన్, బండి సత్యకిరణ్, పి. శ్రీనివాస్‌గా గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

టాస్క్‌ఫోర్స్ పోలీస్‌నంటూ మోసం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 17 : టాస్క్ ఫోర్స్ పోలీస్‌గా పనిచేస్తున్నానని, పెద్ద పెద్ద వారితో పరిచయాలున్నాయని, వ్యాపారం పెట్టిస్తానంటూ ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని నిండాముంచాడు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.... కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీలో నివాసం ఉండే ఆరేటి జ్ఞానసాయి ప్రసాద్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. గతేడాది మే నెలలో స్నేహితులతో కలిసి ఓ కేఫ్‌లో కూర్చోని వ్యాపారం గురించి చర్చించుకుంటున్నారు. వారి మాటలు విన్న హరిజన గోపర్డన్ .. తాను టాస్క్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్‌నని, ఐసీసీ భవనంలో పనిచేస్తున్నానంటూ పరిచయం చేసుకున్నాడు. తనకు పెద్ద పెద్ద వారితో పరిచయాలు ఉన్నాయని, పెట్టుబడి పెడితే మంచి బిజినెస్ ఐడియా ఇస్తానంటూ నమ్మించాడు.. బాధితుడి నుంచి సుమారు 2,82,725 తీసుకున్నాడు. ఆ తర్వాత పట్టించుకోక పోవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తులో అతను టాస్క్‌ఫోర్స్‌లో పనిచేయడంలేదని తేలింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గైనకాలజీ డాక్టర్ నియామకం

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 17: శ్రీరామ్‌నగర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎట్టకేలకు గైనకాలజీ డాక్టర్‌ను నియమించారు. సోమవారం నమస్తే తెలంగాణ దిన పత్రికలో 'ఆరోగ్య కేంద్రానికి ఆదరణ కరువు'.. శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. వైద్య విధాన పరిషత్ అధికారులు వెంటనే ఒక గైనకాలజీ డాక్టర్‌ను నియమించారు. ఈ మేరకు కొత్తగా నియామకమైన గైనకాలజీ డాక్టర్ సోమవారం బాధ్యతలు చేపట్టారని సీహెచ్‌సీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నవనీత్ రాజ్ తెలిపారు.